క్లుప్తంగా

రేపటి నుంచి పాలీసెట్ శిక్షణ

సింహాద్రిపురం : సింహాద్రిపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం నుంచి పాలీసెట్ ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని కళాశాల ప్రిన్సిపల్ తాతాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30వ తేదీ వరకు పాలీసెట్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. వివరాలకు 90102 22184 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

జమ్మలమడుగు రూరల్: పాలిసెట్ 2023 ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులకు ఈ నెల 17 నుంచి జమ్మలమడుగు పట్టణంలోని పి ఆర్ బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సురేంద్రనాథ్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని ఆయన సూచించారు. వివరాల కోసం 80742 65079, 98858 03462 నంబర్లను సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

ఈకేవైసీ తప్పనిసరి

తొండూరు : మే 14 న పీఎం కిసాన్ లబ్ధి చేకూరాలంటే ఈకేవైసీ, ఆధార్‌కు ఎన్‌పీసీఐ లింకు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం తొండూరులో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెంకటామిరెడ్డి అధ్యక్షతన మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఓ మధుసూదన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఈనెలాఖరులోగా గడువు ఉందన్నారు.

నేడు బండలాగుడు పోటీలు

సింహాద్రిపురం : సింహాద్రిపురం మండలం అంకాలమ్మగూడూరులో వెలసిన అంకాలమ్మ దేవత జాతర సందర్భంగా ఆదివారం న్యూ కేటగిరి ఎద్దులచే బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ అశోక్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలి పారు. ఆలయం వద్ద మధ్యాహ్నం నుంచి అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. రాత్రి ఆర్కెస్ట్రా ఏర్పాటు చేశామని వారు తెలిపారు.

నేడు ప్రవేశ పరీక్ష

వేంపల్లె : మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రవేశానికి ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ హరిత తెలిపారు. శనివారం ఆమె తెలుపుతూ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో చేరేందుకు ఇటీవల ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామని.. హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షకు హాజరు కావాలన్నారు. వివరాలకు 90002 05989 అనే ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

నవధాన్యాల సాగుతో భూమి సారవంతం

వేంపల్లె : ప్రకృతి వ్యవసాయ పద్ధతి ద్వారా నవధాన్యాల సాగుతో భూమి సారవంతమవుతుందని మండల యాంకర్ జె.గంగులయ్య పేర్కొన్నారు. 2 ఎకరాలలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో 30రకాల నవధాన్యాలను గుళికలుగా తయారు చేసి అలిరెడ్డిపల్లె రైతు పొలంలో చల్లామన్నారు. నవధాన్యాల వేర్లలో నుండి ద్రవించిన వివిధ పోషకాలు భూమిలోకి ఇంకి ప్రధాన పంటకు కావాల్సిన సంపూర్ణ బలాన్ని, శక్తిని ఇస్తాయని తెలిపారు. ఈ నవధాన్యాల సాగు చేయడానికి రూ.1000 ఖర్చు అవుతుందని చెప్పారు.

బస్సు సర్వీసులు పునరుద్ధరించాలి

కమలాపురం: కమలాపురం నుంచి మైదుకూరు, ఎర్రగుంట్ల పట్టణాలకు గతంలో ఉన్న బస్సు సర్వీసులను పునరుద్దరించాలని మార్కెట్ యార్డు చైర్మన్ ఎన్‌సీ పుల్లారెడ్డి... ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, ఆర్టీసీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. శనివారం కమలాపురం పట్టణంలో జరిగిన ఆర్టీసీ బస్టాండు నిర్మాణానికి భూమిపూజకు వచ్చిన వారికి పట్టణ ప్రజలతో కలసి ఆయన వినతి పత్రం అందజేశారు.

నేడు పులివెందులకు వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ చర్మవ్యాధుల వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య ...సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్‌ఫెక్షన్స్, మొటిమలు, దద్దుర్లు, చుండ్రు తదితర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుండి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. వివరాలకు 9963170177, 08568286189 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

టీకాలతో పిల్లలకు రక్షణ

జమ్మలమడుగు: చిన్న పిల్లలకు, గర్భవతులకు టీకాలతో సంరక్షణ కలుగుతుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె.నాగరాజు పేర్కొన్నారు. శనివారం ఆయన పట్టణంలోని కన్నెలూరు, ఎత్తపువారి కాలనీ, నవాజ్ కట్ట సచివాలయంలో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది క్షేత్ర స్థాయిలో చిన్న పిల్లలు, గర్భవతులను గుర్తించి వారికి టీకాల గురించి వివరించి వేయించుకునే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమా మహేశ్వర్, డిప్యూటి డీఎం హెచ్ఓ శాంతికళ తదితరులు పాల్గొన్నారు.

అత్యాధునిక వసతులతో ఆర్టీసీ బస్టాండు

కమలాపురం: కమలాపురం పట్టణం నడిబొడ్డున ఆర్టీసీ బస్టాండు నిర్మాణం పట్టణానికే తలమానికం అని ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జున రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, సీకే దిన్నె జడ్పీటీసీ నరేస్ రామాంజుల రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పాత బస్టాండు ఉన్న ప్రాంతంలోనే రూ. 1.08 కోట్లతో మంజూరైన నూతన బస్టాండు నిర్మాణానికి వారు భూమి పూజ చేశారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి మాట్లా డుతూ 57 సెంట్ల స్థలంలో మూడు ప్లాట్ ఫాంలతో ఈ బస్టాండును అత్యాధునిక సాంకేతికత, హంగులతో నిర్మిస్తున్నామన్నారు. ఇదే స్థలంలో దాదాపు 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఆర్టీసీ బస్టాండు శిథిలమై పోవడంతో తాను ఎమ్మెల్యే రవీంద్ర నాథ్ రెడ్డి తో కలసి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నూతన బస్టాండును మంజూరు చేయించామ న్నారు. ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రతి బస్సు పట్టణంలోనికి రావడమే లక్ష్యంగా ఈ బస్టాండు నిర్మాణం చేపట్టామన్నారు. ఆరు నెలల్లో పూర్తి చేసి బస్సుల రాకపోకలు సిద్ధం చేస్తామన్నారు.

పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే

కమలాపురం పట్టణంలో ఇప్పటికే డ్రైనేజ్, సీసీ రోడ్లు, పాలిటెక్నిక్ కళాశాల, మార్కెట్ యార్డులో షాపింగ్ కాంప్లెక్స్‌లు, 50 పడకల ఆసుపత్రి తదితర నిర్మాణాలు పూర్తి అయ్యాయన్నారు. ప్రస్తుతం ఆర్టీసీ బస్టాండును అత్యాధునికంగా నిర్మిస్తామన్నారు. అలాగే ఆర్‌ఓబీ, బైపాస్, ఇంటింటికి కుళాయి కనెక్షన్ తదితరవి పూర్తి చేస్తే పట్టణం అన్ని హంగులతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఇంత అభివృద్ధి చేస్తున్నా టీడీపీ ఉనికి చాటుకోవడం కోసం విమర్శలు చేస్తోందని మండి పడ్డారు. టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలన్నారు. వారి విమర్శలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కమలాపురం వాసుల ఎన్నో ఏళ్ల కల నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీకే దిన్నె జడ్పీటీసీ నరేస్ రామాంజులరెడ్డి, కాంట్రాక్టర్ బాలగంగాధర్ రెడ్డి, నాయకులు సీఎస్ నారాయణరెడ్డి, సంబటూరు ప్రసాద్ రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, హిదాయత్, గఫార్, చెన్నకేశవరెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, ఆర్‌వీఎస్ఆర్, జావీద్, జగన్‌మోహన్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, ఖాజాపీర్ పాల్గొన్నారు.



కమలాపురంలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మొయిళ్లకాల్వలో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి



యర్రగుంట్లలో ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే మూలె సుధీర్‌రెడ్డి

పెండ్లిమర్రి: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మొయిళ్లకాల్వ గ్రామ సచివాలయం పరిధిలోని మొయిళ్లకాల్వ, మొయిళ్లకాల్వ ఎస్టీకాలని, రాళ్లపల్లె, అయ్యవారుపల్లె, అయ్యవారుపల్లె ఎస్టీకాలని, గంగులయ్యగారిపల్లె, కాండ్లోపల్లె, ఎస్.రామాపురం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సీకె దిన్నె జెడ్పీటీసీ పి.నరేస్ రామాంజులరెడ్డి, ఎమ్మెల్యే పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. మొయిళ్లకాల్వలో సీసీ రోడ్లు, విద్యుత్ లైన్లు, వీధిలైట్ల సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ లైన్లు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ట్రాన్స్‌కో ఏఈని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, ఎంపీటీసీ సునిత, వైఎస్సార్‌సీపీ నాయకులు హుస్సేన్, క్రిష్టారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, బ్రహ్మంరెడ్డి, ఖాదర్‌వల్లి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టరు మూలె సుధీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం యర్రగుంట్ల పట్టణంలోని 8, 9 వార్డులలో ప్రగతి హైస్కూల్‌లో మున్సిపల్ చైర్మన్ ఎం హర్షవర్ధన్‌రెడ్డితో కలసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టరు మూలె సుధీర్‌రెడ్డి అధికారులతో కలసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించడంతో పాటు పథకాల ద్వారా పొందిన లబ్ధిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల బ్రోచర్‌ను ప్రజలకు అందించారు. స్థానిక సమస్యలను ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవించారు. సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్‌చార్జీ ఎం సురేంద్రనాథ్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు టీ బాలయ్య, కౌన్సిలర్ దేరంగుల వెంకటలక్ష్మమ్మ, కో–ఆప్షన్ సభ్యులు డి సూర్యనారాయణరెడ్డి, పార్టీ నాయకులు యర్రగుంట్ల మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ జెక్కు చెన్నక్రిష్టారెడ్డి, డి వెంకటేసు, గంగాక్రిష్టారెడ్డి, కమిషనర్ పి జగన్నాథ్, విద్యుత్ శాఖ ఏఈ సుబ్బారావు, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ , సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు

జగనన్నే మా భవిష్యత్తుకు విశేష స్పందన

వేంపల్లె : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సొసైటీ సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు వి.చంద్రశేఖరరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ రామకృష్ణారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని అలిరెడ్డిపల్లె గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగసుబ్బారెడ్డి, నాగరాజు, ఎంపీటీసీ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, కన్వీనర్ వెంకట నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ ధనుంజయరెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి పాల్గొన్నారు.

జమ్మలమడుగు: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నియోజకవర్గంలో ఉధృతంగా కొనసాగుతోంది. వైఎస్సార్‌సీపీ నాయకులతోపాటు, వార్డు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పోటీ పడుతూ ప్రచారం చేస్తున్నారు. శనివారం పట్టణంలోని 11వ వార్డులో కౌన్సిలర్ పోచిరెడ్డి, 14వ వార్డులో బడిగించల చంద్రమౌళి, 15వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ మంగదొడ్డి సింగరయ్య , 16వ వార్డు ఇన్‌ఛార్జీ కిరణ్, 17వ వార్డు ఇన్‌చార్జీ బేపారి షామీర్ అలీ, 19 వ వార్డులో పోరెడ్డి మహేశ్వరరెడ్డిలు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు.

– మైలవరం మండలం తలమంచిపట్నం లో నాయకుడు వినయ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో దొడియం విష్ణువర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధన్నవాడ మహేశ్వరరెడ్డిలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నారు.

పులివెందుల రూరల్ : మండల పరిధిలోని రాగిమానుపల్లె పంచాయతీ పరిధిలోని తుమ్మలపల్లె గ్రామంలో శనివారం సాయంత్రం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, మహేశ్వరరెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : మండల పరిధిలోని బి.చెర్లోపల్లె గ్రామంలో శనివారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృపాకర్‌రెడ్డి, సర్పంచ్ గంగయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు శివానందరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూనే ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు.



పులివెందుల టౌన్: మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ప్రదర్శిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

పులివెందుల టౌన్: ప్రజల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని నాల్గవ వార్డు పరిధిలోని ఉలిమెల్ల రోడ్డు నుంచి అహోబిలాపురం వరకు మున్సిపల్ కౌన్సిలర్ పార్నపల్లె కిశోర్ ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ – జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డితోపాటు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి, కౌన్సిలర్లు కోడి రమణ, డేనియల్ బాబు, ఖాదర్ బాష, రాజశేఖరరెడ్డి, పద్మనాభరెడ్డి, రవి. కో.అప్షన్ మెంబర్ చంద్రమౌళి, వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మినారాయణ, వీరారెడ్డి, ఈశ్వరయ్య, రామకృష్ణ, కోళ్ల భ్యాకర్, రవి, కిరణ్, చలపతి, రాజేష్ నాయుడు, సంపత్, ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, నవీన్, చాంద్, వెంకటేష్, సుదర్శన్, ఆచారి, విష్ణు, విశ్వ, ప్రశాంత్, శంకర్, మణికంఠ, హరి, హర్ష, పునీత్ పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లె: రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ లింగారెడ్డి వీరప్రతాప్‌రెడ్డి శనివారం వీరపునాయునిపల్లె, యస్ పాలగిరి, యు రాజుపాలెం, తలపనూరు గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి. సచివాలయాల కన్వీనర్ వాసుదేవరెడ్డి, నాయకులు, గృహసారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



వీరపునాయునిపల్లె: జగనన్నే మా భవిష్యత్ కరపత్రాలను అందిస్తున్న ప్రతాప్‌రెడ్డి



జమ్మలమడుగు: జగనన్నే మా భవిష్యత్తులో పాల్గొన్న తలమంచిపట్నం నాయకులు

రైతు సంక్షేమం కోసమే వ్యవసాయ సలహా మండళ్లు

– ఉద్యానశాఖ రాష్ట్ర సలహాదారుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి

కమలాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన గ్రామ, వార్డు, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వ్యవసాయ సలహా మండళ్లు రైతుల సంక్షేమం కోసమేనని ఉద్యాన శాఖ రాష్ట్ర సలహాదారుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని నాల్గవ ఆర్‌బీకేలో నిర్వహించిన మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అన్నారు. రైతులకు నాణ్యమైన ఉత్పత్తులు రైతు ముంగిటకే అందించాలని ఆర్‌బీకేలు ఏర్పాటు చేశారన్నారు. ఏడీఏ నరసింహారెడ్డి మాట్లాడుతూ కొత్తగా భూములు కొన్నవారు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందన్నారు. ఈ నెల 30వ తేదీ లోపు రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఎంఐపీ ఎంఐఏఓ నీలానందనం , తహసీల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీఓ చలపతి, మండల సలహా మండలి అధ్యక్షుడు సీఎస్ నారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, ఎన్‌సీ పుల్లారెడ్డి, చెన్న కేశవరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌బీకేలలో నాణ్యమైన ఉత్పత్తులు

వీరపునాయునిపల్లె: రైతు భరోసా కేంద్రాలు నాణ్యమైన ఉత్పత్తులకు నిలయాలుగా మారాయని మండల వ్యవసాయ అధికారి శ్యామ్‌బాబు అన్నారు. శనివారం మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్ పథకంకు సంబంధించి ఈకేవైసీ పెండింగ్ ఉన్న రైతులు ఈ నెల ఆఖరులోపు పూర్తి చేయించుకోవాలని తెలియజేశారు. ఈకేవైసీ చేయించుకోకపోతే ప్రభుత్వ పథకాలు అందవన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాపురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ వాసుదేవరెడ్డి, రైతులు పాల్గొన్నారు.



కమలాపురం: సమావేశంలో మాట్లాడుతున్న సంబటూరు ప్రసాద్‌రెడ్డి

పనులు పూర్తి చేయాలి

పులివెందుల టౌన్ : నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సుభాష్ చంద్రబోస్, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

భూమి పూజ



భూమి పూజ చేస్తున్న అర్చకులు, అధికారులు

చక్రాయపేట: గండి వీరాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా శనివారం అనివేటి మండపానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, చైర్మన్ రాఘవేంద్ర ప్రసాద్, ఆలయ ప్రధాన ఉప ప్రధాన, ముఖ్య అర్చకులు కేసరి, రాజారమేష్, రాజగోపాలాచార్యులు, రఘు వేదపారాయణం రామ మోహన్ శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భూమి పూజ కావించారు. 130 స్తంభాలతో నిర్మిత మవుతున్న ఈఆలయానికి అనివేటి మండపానికి 24 రాతి స్తంభాలను ఉపయోగిస్తున్నట్లు కాంట్రాక్టర్లు తెలిపారు.

ఘనంగా సీతారాముల కల్యాణం

ఎర్రగుంట్ల : చిలంకూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో వెలసిన శ్రీ రామాలయంలో శనివారం శ్రీ సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టరు ఎం సుధీర్‌రెడ్డి హాజరై సీతారాముల కల్యాణం తిలకించారు. రామాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

సమాజంపై గౌరవం పెంచుకోవాలి

వేంపల్లె : విద్యార్థులు సమాజంపట్ల గౌరవం పెంపొందించుకోవాలని ఎస్ఎస్ఏ పీఓ అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాత్రి వేంపల్లె పట్టణంలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో 11వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు మెమెంటో, ప్రశంసా పత్రాలను అందించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంఈఓ బండి వీరారెడ్డి, పాఠశాల డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేలిన బైకు బ్యాటరీ

పులివెందుల రూరల్ : పట్టణంలోని భాకరాపురంలో నివాసముంటున్న ఉదయ్‌కుమార్‌కు చెందిన బైకు బ్యాటరీ శనివారం పేలింది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయ్‌కుమార్ రోజుమాదిరిగా శుక్రవారం రాత్రి బ్యాటరీని బైకు నుంచి వేరు చేసి ఇంట్లో చార్జింగ్ పెట్టారు. ఛార్జింగ్ పెట్టిన బ్యాటరీ ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పేలిపోయింది. ఈ ఘటనలో కుటుంబ సభ్యులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. రూ.1.50లక్షల దాకా ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు.

అబ్బుర పరచిన విన్యాసాలు

కమలాపురం: అగ్నిమాపక సిబ్బంది చేసిన నీటి విన్యాసాలు అబ్బుర పరిచాయి. ఈ నెల 14వ తేదీ నుంచి ఎస్ఎఫ్ఓ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం క్రాస్ రోడ్డు వద్ద ఫైర్ సిబ్బంది నీటి విన్యాసాలు ప్రదర్శించారు.

వీరాంజనేయ స్వామి తిరునాల

వల్లూరు: కడప – తాడిపత్రి ప్రధాన రహదారి పక్కన పాపాఘ్ని నగర్ (కట్ట బస్టాపు) వద్ద వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి తిరునాల శనివారం అత్యంత ఘనంగా జరిగింది. ఉదయం అర్చకులు స్వామి వారికి అభిషేకాలను, అర్చనలు నిర్వహించారు. ఆకు పూజలను నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన కోలాట ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. సాయంత్రం ట్రాక్టర్ రివర్స్ డ్రైవింగ్ పోటీలను నిర్వహించి మొదటి 5 స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులను అందచేశారు.

నేడు బండ లాగుడు పోటీలు ..

వీరాంజనేయ స్వామి తిరునాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం 9 గంటలకు బండలాగుడు పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలియజేశారు. పోటీలలో మొదటి బహుమతి రూ. 30 వేలు, రెండవ బహుమతి రూ 20 వేలు, మూడవ బహుమతి రూ 15 వేలు, నాలుగవ బహుమతి రూ 10 వేలు, ఐదవ బహుమతి రూ 8 వేలు, ఆరవ బహుమతి రూ 5, 016 , ఏడవ బహుమతి రూ 3, 016 లు ఇవ్వనున్నట్లు తెలిపారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

జమ్మలమడుగు రూరల్: నిమ్మ రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని ఉద్యాన అధికారి జయ భరత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగు మండలపరిధిలోని గూడెం చెరువు, పి బొమ్మేపల్లి, గండికోట గ్రామాల్లోని నిమ్మ రైతులకు తెగుళ్లు, చీడ, పీడల గురించి ఆయన అవగాహన కల్పించారు. అధిక ఉష్ణోగ్రత ఉండటం వల్ల నిమ్మ, బత్తాయి రైతులు క్రమం తప్పకుండా చెట్లకు నీటితడులు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వల్లూరు : వల్లూరులోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో 6 వ తరగతి, ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు గానూ అర్హులైన వారు ఈ నెల 20 తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని విద్యాలయ ప్రిన్సిపల్ నసీమున్నీసా ఒక ప్రకటనలో తెలిపారు. 6 వ తరగతిలో 40 సీట్లు , ఇంటర్ బైపీసీలో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బీపీఎల్ కుటుంబాలకు చెందిన బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

చక్రాయపేట: చక్రాయపేట లోని కస్తూర్బా పాఠశాలలో 6వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పర్వీన్ తెలిపారు. వివరాలకు 93989 48416 నంబరుకు ఫోన్ చేయాలని చెప్పారు.

న్యాయ విజ్ఞాన సదస్సు



మాట్లాడుతున్న జడ్జి బాబా ఫకృద్దీన్

జమ్మలమడుగు రూరల్: తప్పుచేసి జైలు జీవితం అనుభవించిన వారిలో బయటకు వెళ్లిన తరువాత వారిలో మార్పు రావాలని జమ్మలమడుగు జూనియర్ సివిల్‌కోర్టు జడ్జి ఎస్. బాబా ఫకృద్దీన్ అన్నారు. శనివారం పట్టణంలోని సబ్‌జైలులో ఖైదీలకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ ఏప్రెల్ 13వ తేదీ జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

పక్కా గృహాలు వేగవంతం

చెన్నూరు : కనపర్తి జగనన్న లే అవుట్‌లో ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేసుకోవాలని ఎంపీడీఓ గంగనపల్లి సురేష్‌బాబు, ఏపీఎం గంగాధర్ తెలిపారు. శనివారం వారు చెన్నూరు కొత్తగాంధీనగర్‌లో లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. కనపర్తి జగనన్న కాలనీకి సంబంధించిన ప్రభుత్వ గృహ నిర్మాణ పనుల విషయమై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరి

తొండూరు : ఖరీఫ్‌లో రైతులు పంటలు సాగు చేసే సమయంలో భూసార పరీక్షలు తప్పనిసరిగా పాటించాలని శాప్ రాష్ట్ర డైరెక్టర్ రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో ఎంపీడీఓ విశ్వప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రవీంద్రారెడ్డి మాట్లాడుతూ చాలామంది రైతులు వ్యవసాయంలో మెలకువలు పాటించక పంటలు నష్టపోతున్నారన్నారు. అందువల్ల ఖరీఫ్‌లో ప్రతి రైతు భూసార పరీక్షలు నిర్వహించి ఏ సమయంలో ఏ మందులు పిచికారి చేయాలి, రసాయనిక మందులు ఎలా వాడాలో వ్యవసాయాధికారులను అడిగి తెలుసుకుని పంటలు సాగు చేయాలన్నారు. వ్యవసాయాధికారి మధుసూదన్‌రెడ్డి , ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ దివ్య మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ ఓబులేసు, కో.ఆప్షన్ మెంబర్ ప్రకాష్‌రావు, వెంకట్రామిరెడ్డి, సర్పంచ్‌లు గోపాల్, విజయశంకర్, గంగయ్య, సావిత్రమ్మ, గురుమోహన్‌రెడ్డి, మండలస్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

జేసీఎస్ మండల రూరల్ అదనపు ఇన్‌ఛార్జిగా అన్వేష్

చెన్నూరు : జేసీఎస్ మండల రూరల్ అదనపు ఇన్‌ఛార్జిగా మండలంలోని ఓబులంపల్లెకు చెందిన చల్లా అన్వేష్‌రెడ్డి నియమితులయ్యారు. చల్లా అన్వేష్‌రెడ్డి శనివారం చెన్నూరులో విలేకరులతో మాట్లాడారు. జేసీఎస్ మండల రూరల్ అదనపు ఇన్‌ఛార్జిగా తనను నియమించడానికి సహకరించిన కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డికి, యువ నాయకులు, జెడ్పీటీసీ నరేస్ రామాంజులరెడ్డి, జేసీఎస్‌రాష్ట్ర కో ఆర్డినేటర్ చల్లా మధుసూదన్‌రెడ్డితోపాటు వైఎస్సార్ సీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల కో ఆర్డినేటర్ ఎర్రసాని నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.